Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్: 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 171 | Sunday : 15.06.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :171 | ఆదివారం 15 జూన్ 2025 | వెల : 3 | పేజీలు : 4



## జీ-7 సదస్సుకు హాజరుకానున్న ప్రధాని

- సైప్రస్, కెనడా క్రొయేషియా దేశాలలో ఐదురోజులపాటు పర్యటించనున్నారు
- కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారికంగా వెల్లడి
- దాదాపు రెండు దశాబ్దాల తరువాత అక్కడ పర్యటించనున్న మోదీనే



## నో పవర్.. నో థ్రస్ట్.. గోయింగ్ డౌన్..

- ప్రమాదానికి ముందు పైలెట్ చివరి మాటలు ఇవే..
- 'విమానంలో పవర్ లేదు. నో థ్రస్ట్.
- థ్రస్ట్ అంటే విమానాన్ని ముందుకు నడిపే శక్తి
- ఇది విమానం ఇంజిన్‌లు లేదా ప్రొపెల్లర్‌ల ద్వారా ఉత్పత్తి అవుతుంది



## ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి

- ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారుల వెల్లడి
- బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ సమాచారం
- ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్



## చంద్రబాబు, లోకేష్ చెప్పేవన్నీ అబద్ధాలే

- మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు
- సూపర్‌సిక్స్‌తో పాటు 143 హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిగా అమలు చేయలేని అసమర్థ పాలన చూస్తున్నాం
- ఎల్లో మీడియాలో అద్భుతమని పొగిడించుకోవడం, గొప్ప పాలకుడని డప్పు కొట్టించుకోవడం చూసి ప్రజలు ఏవగించుకుంటున్నారు.

### జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి దారులు

# పారిపోయారు

- విద్యావిధానం పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు స్కిల్ డెవలప్ చేస్తున్నాం
- స్త్రీ శక్తి ద్వారా మహిళల సర్వతోముఖాభివృద్ధి సాధ్యం
- మహిళలను అవమానపరిచేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు
- దేశ అత్యున్నత న్యాయస్థానంలో చాలామంది వైసీపీ నేతలకు బెయిల్ దొరకటం లేదు
- మంత్రి కొలుసు పార్థసారథి



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి:**

గత జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి దారులు ఏపీ నుంచి పారిపోయారని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. విద్యావిధానం పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు స్కిల్ డెవలప్ చేస్తున్నామని అన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళలను అవమానపరిచేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో చాలామంది వైసీపీ నేతలకు బెయిల్ దొరకటం లేదని చెప్పారు. శనివారం అమరావతిలో మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడారు. కేవలం ఓ వ్యక్తికి బెయిల్ దొరికితేనే అంతా బాగున్నట్లుగా వైసీపీ నేతలు ప్రవర్తించటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కూటమి సర్కార్ ఏడాది పాలనలో తమకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ఏడాది పాలనలో అమలు చేశామని ఉద్ఘాటించారు మంత్రి కొలుసు పార్థసారథి. తల్లికి వందనం పథకాన్ని ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున ఎవరూ అమలు చేయలేదని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. తల్లికి వందనంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉన్నా పథకం అమలు - మిగతా2లో

## బనకచర్లతో తెలంగాణకు తీవ్ర నష్టం

- తెలంగాణకు మాట.. మూట సాయం కూడా లేదు
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు
- కటీఆర్‌కు ఎలా నోటీసులు ఇవ్వాలనే ఆలోచనతోనే రేవంత్ సర్కార్ పనిచేస్తోంది



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణకు మాట సాయం, మూట సాయం కూడా కేంద్రం చేయలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు మండిపడ్డారు. శనివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కేటీఆర్‌కు ఎలా నోటీసులు ఇవ్వాలనే ఆలోచనతోనే రేవంత్ సర్కార్ పనిచేస్తోందంటూ దుయ్యబట్టారు. బనకచర్లతో తెలంగాణకు తీవ్ర నష్టమన్న హరీష్‌రావు.. బనకచర్లకు సీడబ్ల్యూసీ, జీఆర్ఎంబీ, అపెక్స్ కమిటీ అనుమతులు ఉన్నాయా? అంటూ ప్రశ్నించారు. అఖిలపక్ష సమావేశం పెట్టడానికి ఈ ప్రభుత్వం ముందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. "తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంతో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెడతారా?. కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులను ఆపాలని చూశారు.



## 'దాడులు కొనసాగితే.. టెహ్రాన్ శిథిలమవుతుంది'

- ఇజ్రాయెల్ రక్షణ మంత్రి హెచ్చరిక
- పౌర నివాసాలపై దాడులు చేసి..వారికి హాని తలపెట్టాలని చూస్తే..ఆ దేశం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది
- టెహ్రాన్‌పై దాడులకు వైమానిక దళం సిద్ధం: ఐడీఎఫ్

## ఎన్నికలకు ముందే

# "రైతు భరోసా



- రైతులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్..
- తెలంగాణంలో రైతు భరోసా నిధులు చెల్లింపులకు సమయం ఆసన్నమైంది.
- ఈ నేపథ్యంలో రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్ధమైంది
- వానాకాలం సాగు ప్రారంభానికి ముందు రైతులకు పెట్టుబడి సాయంగా 'రైతు భరోసా' నిధులు విడుదల
- ఇప్పటికే ఆర్థిక వనరుల సమీకరణపై దృష్టి పెట్టిన ప్రభుత్వం, వచ్చే 10 నుంచి 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రభుత్వ పథకాలలో రైతు భరోసా కూడా ఒకటి. ఈ పథకాన్ని గత ప్రభుత్వం రైతు బంధు పేరుతో అమల్లోకి తీసుకురాగా.. తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో దీన్ని కొనసాగిస్తుంది. దేశానికి వెన్నుముక్క వంటి రైతులు పంటలు పండించేందుకు పెట్టుబడి సాయం అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందుతుంది. ఈ మొత్తం ఖరీఫ్, రబీ సీజన్లకు గాను ఒక్కో విడతలో రూ.6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయబడుతుంది. అయితే తాజాగా వర్షాకాల పంటలు ప్రారంభం కావడంతో మరోసారి రైతు భరోసా నిధులు ప్రజల ఖాతాల్లో జమ కావాల్సి ఉంది. అయితే ప్రస్తుతం దీనిపైనే ఫోకస్ పెట్టింది. త్వరలోనే ప్రజల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసేందుకు కసరత్తు చేస్తోంది. తెలంగాణంలో రైతు భరోసా నిధులు చెల్లింపులకు సమయం ఆసన్నం కావడంతో నిధులు సమకూర్చడంపై తెలంగాణ ఆర్థిక శాఖ సమీకరణపై దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆర్బీఐ నుంచి రూ.3 వేల కోట్ల రుణం తీసుకుంది. శుక్రవారం మరో రూ.4 వేల కోట్ల రుణం కోసం అభ్యర్థన పెట్టింది. మొత్తం రూ.7 వేల కోట్ల నిధులు వానాకాలం రైతు భరోసా కోసం వినియోగించే యోచనలో ఉంది. ఈ మొత్తం జూన్ 17 నాటికి రాష్ట్ర ఖజానాకు చేరే అవకాశం ఉంది. 2023-24 యాసంగి సీజన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరిట 1.52 కోట్ల ఎకరాలకు రూ.7,625 కోట్లు పంపిణీ చేసింది. అయితే గత వానాకాలం సీజన్‌లో - మిగతా3లో

## వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుని సన్మానించిన బి కే ఎన్ మునివర్ధనాయుడు



**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 14:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుని బికేఎన్ మునివర్ధనాయుడు శాలవతో సన్మానించి సత్కరించారు.. శనివారం చిత్తూరు జిల్లా పర్యటనకు వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడుని ఎస్ఆర్పురం మండలం టిడిపి సీనియర్ నాయకుడు బి కే ఎన్ మునివర్ధనాయుడు మర్యాద పూర్వకంగా కలిసి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ మామిడి రైతుల సమస్యలను వ్యవసాయ శాఖ మంత్రికి తెలియజేశారు. అలాగే ఎస్ఆర్ పురం మండలానికి వేరుశనగ విత్తనాలు తక్కువగావచ్చా యని రైతులు వేరుశెనగ విత్తనాలుచాలక ఇబ్బంది. పడుతున్నారని వేరుశెనగ రైతు లకు సరిపోయే విధంగాపంపిణీ చేయాలని వ్యవసాయ శాఖమంత్రి అచ్చంనాయుడుకి బికేయన్ మునివర్ధనాయుడు తెలియజేయడంతో మంత్రి అచ్చం నాయుడు సానుకూలంగా స్పందించి రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## కెనమాకులపల్లిలో యోగ ప్రదర్శన చేస్తున్న గ్రామస్తులు



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 14:** కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కెనమాకులపల్లి పంచాయతీ కెనమాకులపల్లి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ అశ్వత్ నారాయణ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహించారు పంచాయతీ సెక్రెటరీ మాట్లాడుతూ యోగ వల్ల జరిగే ప్రయోజనాలు వివరిస్తూ యోగా చేయడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఒత్తిడి ఆందోళన తగ్గించడానికి, ఏకాగ్రత పెంచడానికి, శ్వాస నియంత్రణ, శారీరక బలాన్ని పెంపొందించడానికి సహాయ పడుతుందని, యోగ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపడుతుందని రక్త పోటును తగ్గిస్తుందని గ్రామస్తులకు పంచాయతీ సెక్రెటరీ వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నేతలు సర్పంచ్ అభ్యర్థి ఎన్ పీ శివకుమార్, కుప్పం నియోజకవర్గం బిసి సెల్ ఉపాధ్యక్షులు కెనమాకులపల్లి పంచాయతీ యూనిట్ కో ఇంచార్జ్ ఈడుగా రమేష్, రాధాకృష్ణ, కోదండ నాయుడు, కెనమాకులపల్లి బూత్ కన్వీనర్ నరేష్, ఆర్ఎస్ హరికృష్ణ, వెంకటాచలపతి, శ్రీనివాసులు, శ్రీపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడిని జయించడానికి యోగాతోనే సాధ్యం.. నగరి డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్

### పోలీసు, మీడియా ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 14:** మానసిక ఒత్తిడిని జయించడానికి యోగాతోనే సాధ్యమవుతుందని నగిరి డిఎస్పి సయ్యద్ మహమ్మద్ అజిత్ అన్నారు శనివారం కార్వేటి నగర్ మండలం కృష్ణాపురం జలాశయం వద్ద ఉదయం ఐదున్నర గంటల నుంచి ఏడున్నర గంటల వరకు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు కార్వేటినగరం సర్కిల్లో ఉన్న ఎస్ఆర్ పురం వెదురుకుప్పం పాలసముద్రం కార్వేటి నగరం మండలాల సీఐ ఎస్ఐ పోలీసులు మరియు మీడియా ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వివిధ ఆసనాలు చేయడం జరిగింది ప్రతి ఆసనానికి కొన్ని సూత్రాలు పాటించాలని యోగ గురువు సుధాకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో కార్వేటినగరం సిఐ హనుమంతప్ప ఎస్ఆర్పురం ఎస్సై సుమన్ వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య పాలసముద్రం ఎస్ఐ చిన్న రెడ్డప్ప ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్ మహిళా పోలీసులు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తిరుమల, ఏపీడ బ్ల్యూజే కార్యవర్గ సభ్యుడు వెంకటేష్ ఏపీడబ్ల్యూజే ఈసీ నెంబర్ సతీష్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రగతి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో రైతులకు సహజ వ్యవసాయం పైన శిక్షణ కార్యక్రమం




**భుచ్చినాయుడు కండ్రిగ, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 14:** ఏర్పాటు చేయడం జరిగినది. ప్రజా ప్రతి ట్రస్ట్ చైర్మన్ ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా ప్రగతి ట్రస్ట్ 40 సంవత్సరాలుగా మహిళల జీవనోపాధిని మెరుగు పరచడం, మహిళా సాధికారత సాధించడం, పిల్లల విద్య అభివృద్ధికి రైతులకు వ్యవసాయం నందు పెట్టుబడి తగ్గించి ఎక్కువ ఆదాయం పొందే విధంగా వారికి కావాల్సిన నైపుణ్యాన్ని అందించడం భూసారం తగ్గిపోయి రోజు రోజుకి వ్యవసాయం నందు పెట్టుబడులు అధికమై ఫలితాలు తక్కువ రావడం వల్ల రైతు నష్టపోతున్నాడని ఈ పరిస్థితులలో రైతుకు ఆదాయం వచ్చే విధంగా భూమిని సారవంతం చేయాలని ఉద్దేశంతో రైతులందరికీ సహజ వ్యవసాయం అంటే ఏమిటి ఎలా సాగు చేయాలి అనేటువంటి విషయాల పైన శిక్షణ ఏర్పాటు చేశామని తెలియజే యడం జరిగింది. తరువాత ప్రాజెక్ట్ మేనేజర్ అయినటువంటి నాగరాజ్ మాట్లాడు తూ రైతులందరినీ ఒక ఎఫ్ఐజి గ్రూప్‌గా ఏర్పాటు చేసి వారికి సహజ వ్యవసాయం చేయడానికి ఉన్న సమస్యలు తెలుసుకుని వారికి జీవామృతం ఘనజీవామృతం కషాయాలు తయారు చేయడంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. తర్వాత ఏపీసి ఎన్ఎఫ్ నుండి వెంకటాచలం. వెంకటేశ్వర్లు సహజ వ్యవసాయం అంటే ఏమిటి, ఏ విధంగా చేయాలి ప్రస్తుతం భూమి ఏ పరిస్థితుల్లో ఉంది భూమిలో సూక్ష్మ జీవులను మేల్కొలపాలంటే ఏం చేయాలి అనే విషయాల గురించి తెలియజేస్తూ రైతులకు జీవామృతం, ఘనజీవామృతం, బిజామృతం తయారు చేయడం నేర్పించడం జరిగినది. తర్వాత సహజ వ్యవసాయంలో చీడపీడలనుక షాయం ద్వారా ఎలా నివారించవచ్చుని తెలియజేయడ మైనది. ప్రతి రైతు క్రమం తప్పకుండా సహజ వ్యవసాయ పద్ధతిలో పంటకు జీవామృతం ఘనజీవామృతం చీడపీడల నివారణకు కషాయాలు సరైన సమయంలో అందించినట్లయితే ఎట్టి పరిస్థితుల్లో గాని దిగుబడి తగ్గదని అదేవిధంగా భూసారం కూడా పంట పంటకు పెరుగు తుందని తెలియజేయడం జరిగింది.

### పి.ఇ.ఎస్ స్పెషలిటీ ఆసుపత్రి న్యూరోసర్జరీ ఆధ్వర్యంలో

# అతి తక్కువ ఖర్చుతో అరుదైన శస్త్ర చికిత్స






**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 14:** పి.ఇ.ఎస్ స్పెషలిటీ ఆసుపత్రి న్యూరో సర్జరీ విభాగం డాక్టర్ మయూర్ వి కాకు ఆధ్వర్యంలో అతి తక్కువ ఖర్చుతో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలియ జేసింది. శాంతిపురం మండలం రాళ్ళబుదుగురుకు చెందిన కోదండపాణి 57సంవత్సరాలు గల వ్యక్తి బెంగుళూరు నందు పెద్ద ఆసుపత్రిలో ఏప్రిల్ 2025లో ఆపరేషన్ చేయించుకు న్నారు. అయితే ఆ తరువాత అతనికి టీమి ప్లీజీయా అభివృద్ధి చెంది. పక్షవాతం రావడంతో కుడికాలు, కుడి చెయ్యి పనిచేయకుండాపోయింది. ఇందుకోసం వారు బెంగ ళూరులోని ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రికి మారారు. అతనికి శస్త్రచికిత్స జరిగిన ప్రదేశంలో రక్తస్రావం ఏర్పడి చీము ఏర్పడి ఇన్ఫెక్షన్ కావడంతో అతనుకోలుకోలేదు. ప్రతి సంప్రదింపు సమయంలో పాత రిపోర్టులు మందులన్నిటిని తీసుకొనిరమ్మని చెప్పడం అలాగే ఇందుకు సంబంధించిన శస్త్ర చికిత్సకు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలపడంలో వారి యొక్క లక్షల రూపాయల భూమిని,బంగారంను 15 లక్షలకు విక్రయించారు. అయినను అతని పక్షవాతం తీవ్రత ఎక్కువ కావడంతో కాలు చేయి పనిచేయకపోవడం, జ్ఞాపక శక్తిని కోల్పోయాడు. తరువాత వారు కుప్పం పి ఈ ఎస్ స్పెషాలిటీ ఆసు పత్రి ప్రఖ్యాత న్యూరో సర్జన్, NIMHANS గోల్డ్ మెడలిస్ట్ డా? మయూర్ వి కాకుని సంప్రదించగా అతను వారిని అడ్మిట్ చేసుకొని వెంటనే"క్రెనియాట మి శాస్త్ర చికిత్స ద్వారా అతనికి మునుపు జరిగిన శస్త్ర చికిత్స ప్రదేశములో సుమారు 200 ML చీము తీయడంతో అతను మరుసటి రోజే కోలుకున్నట్లు సుమారు రెండు నెలలుగా మంచంపై ఉన్న వ్యక్తి ప్రస్తుతం తన స్వంతంగా నడుస్తున్నట్లు వైద్యులు తెలియ జేశారు. ఈ యొక్క శస్త్ర చికిత్సను డా? ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా నిర్వహిం చడంలో వారికి ఎలాంటి ఖర్చు లేకుండా వారికు టుంబానికి ఆర్థికంగా ఊరట కలిగించినట్లు తెలియజేశారు. ఈ యొక్క శస్త్ర చికిత్స నిర్వహిం చిన ప్రఖ్యాత న్యూరో సర్జరీ వైద్య నిపుణులు డా? మయూర్‌ని వారి వైద్య బృంద మును పిఇ ఎస్ యాజమాన్యం అభినం దించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా?సుబ్రహ్మణ్యం ఎన్.కె తెలియజేసారు.

# మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 14:** యువత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ మరియు కుప్పం డిగ్రీ కాలేజీ ఆధ్వర్యములో జూన్ 14 శనివారం నాడు నిర్వహించిన కెరీర్ జాబ్ ఫెయిర్ 2025, కనెక్ట్ 3.0 విజయ వంతమయినది.ఈ మెగా జాబ్ ఫెయిర్‌కు విశేషస్పందన లభించింది. జాబ్ ఫెయిర్‌లో కుప్పం నియోజక వర్గ నిరుద్యోగులకే కాకుండా ఆంధ్రప్రదేశ్, తమిళ నాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన యువతీ యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్ ముఖ్య అతిథిగా హాజరై జాబ్ ఫెయిర్ ను ప్రారంభించారు. 30కి పైగా ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు ఈ జాబ్ ఫెయిర్‌లో పాల్గొన్నాయి. సుమారు 627 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకో వాలిని శ్రద్ధాసక్తులతో విద్యాభ్యాసం పూర్తి చేసి భవిష్యత్పై ఆలోచనతో ముందుకు సాగాలిని, మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీపడాలిని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు డీసీఎం విద్యా సంస్థలు ఎప్పుడు ముందుంటుందని తెలిపారు.యువతను సన్మార్గంలో పయనింపజేసేందుకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మున్ముందు తమవిద్యాసంస్థలు తరపున మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అనంతరం 30 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రముఖ కంపెనీలైన టెక్ మహేంద్ర, లార్సెన్ టూబ్రో, టాటా ఎలక్ట్రానిక్స్,టాటా కాపిటల్,హ్యూండై,హెచ్ డిఎఫ్ సిబ్యాంకు, ఫ్లిప్కార్ట్, మైక్ర, కాంసెంట్రిక్, అశోక లేలాండ్ అపోలో, శ్రీరామ్ లైఫ్ ఇన్సురెన్స్, ఫోస్కాన్, టీవీఎస్ మొబిలిటీ,డైకిన్,పైసా బజార్, ఒమేగా హెల్త్ కేర్ సంస్థలు ఉద్యోగులను రిక్రూట్ చేసుకున్నాయి.వార్షిక వేతనం రూ 2.2లక్షలు మొదలుకుని రూ. 800000 లక్షల జీతంతో సుమారు 627 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమములో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా ఎన్.సునీల్ రాజ్, సెక్రటరీ ఎన్.సాగర్ రాజ్,కళాశాలప్రిన్సిపాల్ డా.ఎస్.సుధాకరబాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్ భాస్కరన్, సిడిఓ డా జయకుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక యోగా రిహార్సల్ కార్యక్రమం



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్14:** వెదురుకుప్పంమండల పరిషత్ ఎంపీడీఓ పురుషోత్తంఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక యోగారిహార్సల్ కార్యక్రమం, ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం మట్లాడుతూ గ్రామ సచివాలయ పరిధిలో ముందుగా నిర్ణయించిన 9 వేదికలలో గ్రామస్థాయి యోగాంధ్ర శిక్షకులు పౌరులతో కలిసి యోగారిహార్సల్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఎస్‌హెచ్‌జి సభ్యులు, రైతులు,పౌరులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సమా వేశంలో మండలపంచాయితీ కార్యదర్శ మనోహర్ సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఆశ కార్యకర్తల పోస్టుకు దరఖాస్తు చేసుకోండి



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 14:** చౌడేపల్లిమండలంలోని 4 ఆశా కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని మండల వైద్యాధి కారి పవన్ కుమార్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏ కొత్తకోట పెద్ద కొండామరి 29ఎ చింతమాకులపల్లి దిగువపల్లిలలో పనిచేయుటకు ఆశా కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్థానిక కోడలు అయి ఉండాలని పదవ తరగతి పాస్ అయ్యి ఇంటర్ ఆపై చదువుకున్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. వితంతువులు ఒంటరి మహిళలు దరఖాస్తు అన్నారు. స్వచ్ఛంద సంస్థలలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఉంటుంద న్నారు. తెలుగు రాయగలిగే స్వచ్ఛంగా మాట్లాడగలిగి ఉండాలన్నారు 25 నుంచి 45 సంవత్సరాల వయస్సు వారి ఉండాలని మేరకు ఎమ్మార్వో జారీ చేసిన స్థానిక నివాస పత్రం ఆధార కార్డు రేషన్ కార్డు బ్యాంకు పాస్ బుక్కు ఓటర్ కార్డు జత పరచాలన్నారు ఐదేళ్ల లోపు పిల్లలుంటే వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ వైవాహిక స్థితి సర్టిఫికెట్ నాలుగు కలర్ ఫోటోలు దరఖాస్తుకు జతపరచాలన్నారు. మరిన్ని వివరాలు దరఖాస్తు ఫారంలో ఉంటారన్నారు. సచివాలయ విలేజ్ క్లినిక్‌ల వద్ద పొందవచ్చును అన్నారు. విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ కమిటీ ద్వారా అప్లికేషన్ల పరి శీలన ఉంటుందన్నారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను ఈనెల 17 లోపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి పని దినాలలో సమర్పించాలన్నారు.

## వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 14:** చౌడేపల్లిపట్టణంలో గల వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. రుక్మిణి సత్య భామ సమేత వేణుగోపాలస్వామికి ఆలయ ప్రధాన అర్చకుడు వశిష్టా చార్యులచే ఉదయాన్నే పంచామృతాభిషేకం వివిధ జలాభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వారందరికీ స్వామివారి పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించారు.

## నాగరాజు గౌడ్ మృతికి ఎమ్మెల్యే సంతాపం



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్14:** గంగవరం మండలంలోని దండపల్లి కురప్పల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటీసి పార్వతమ్మ భర్త నాగరాజు గౌడ్ మృతికి పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి తన సంతాపాన్ని తెలియజేశారు. స్థానిక టీడీపీ నేతలతో కలసి నాగరాజు గౌడ్ భౌతిక కాయనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబీలను పరామర్శించారు. ఈ సంతాప కార్యక్రమంలో నాయకులు సోమశేఖర్ గౌడ్, కిషోర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, ఆలకుప్పం రాజన్న, ప్రసాద్ నాయుడు, బత్తి గౌడ్, హరిబాబు తదితరులున్నారు.

## చెక్ డ్యామ్‌ల నిర్మాణాన్ని చేపట్టాలి


### వెంటనే పనులు జరిగేలా చూడాలి

### ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్14:** కౌండిన్య నది పరివాహక ప్రాంతంలో చెక్ డ్యామ్‌ల నిర్మాణాన్నిత్వరగా చేపట్టాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ఇరిగేషన్‌శాఖ అధికారులను ఆదేశించారు. పలమనేర్ లోనితన కార్యాలయంలో శనివారం ఇరిగేషన్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. కౌండిన్య పరివాహక ప్రాంతంలో 4 చెక్ డ్యామ్‌లకు మరమ్మతులు, 7 కొత్తచెక్ డ్యామ్‌ల అవసరం ఉందని గతంలో గుర్తించి మొత్తం 11చెక్ డ్యామ్ కొరకు ప్రభుత్వానికినివేదికలు పంపడం జరిగిందని ఆ పనులు ఏ మేరకు జరుగుతున్నాయని, డిఈ చౌక్లా నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కైగల్ ప్రాజెక్టు, గంగన్న శిరస్సు ప్రాజెక్టు ఏ స్టేజ్‌లో ఉంది ఏవైనా ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేస్తే ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారం కొరకు చొరవ చూపుతామన్నారు. ఇక అదేవిధంగా ఈ మధ్య పలమనేరులో జరిగినప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా అందిన బైరెడ్డి పల్లిలో 31 చెక్ డ్యామ్ పనులకుగాను పంపిన ఎస్టిమేషన్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరోవైపు గంగవరం మండలం అటుకురాళ్ల పల్లిలో చెరువుకట్ట మరమ్మతులు చేయాలని అధికారులు తెలియజేయగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అనుమతులు ఇప్పిస్తానని ఎమ్మెల్యే వారికి హామీఇచ్చారు. ఇప్ప టిదాకా నిర్దేశించుకున్న పనులన్నీ త్వరగా పూర్తిచేసేందుకు అధికారులుకృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఈ లక్ష్మినారాయణతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కిషోర్ గౌడ్, సోమశేఖర్ గౌడ్, ప్రతాపరెడ్డి, రమేష్ తది తరులున్నారు.

## చౌడేపల్లి తహసిల్దార్‌గా పార్వతి బాధ్యతలు స్వీకరణ



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 14:** చౌడేపల్లిమండలం తహసిల్దారుగా పార్వతి బాధ్యతలు స్వీకరించారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఇక్కడపని చేస్తున్న తహసిల్దార్ హనుమంతు నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు వీకోటలో పనిచేస్తున్న పార్వతి చౌడేపల్లికు నియమితులయ్యారు. మండలంలో గల రెవెన్యూ సంస్థలను పరిష్కరించడంలో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె అన్నారు.

మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# కాంగ్రెస్-బీజేపీ చీకటి ఒప్పందం..

## మండిపడ్డ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్ :** కాంగ్రెస్, బీజేపీలు చీకటి ఒప్పందం చేసుకొని బీఆర్ఎస్‌ను బద్నాం చేస్తున్నాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో కొట్లాడుతున్నట్లుగా నటిస్తూ.. రాష్ట్రంలో మాత్రం పరస్పరం సహకరించుకుంటున్నాయన్నారు. కాళేశ్వరం విషయంలో ఆగమేఘాలపై స్పందించిన కేంద్రం.. ఎస్ఎల్‌బీసీ ఘటన విషయంలో మౌనం వహించడమే ఇందుకు నిదర్శనమన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం ఆయన బీఆర్ఎస్ నేతలు దేవి ప్రసాద్, కిశోర్‌గౌడ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ప్రజలను పక్కదో పట్టించేందుకే కాంగ్రెస్ పార్టీ కమీషన్లు, కేసుల పేరుతో కుట్రకు తెరలేపిందని ధ్వజమెత్తారు. కల్పతరువులాంటి కాళేశ్వరం కూలిపోయిందని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఎస్ఎల్‌బీసీలాంటి విఫల ప్రాజెక్టును చేపట్టి కాంగ్రెస్ ఎనిమిది మంది ప్రాణా బలితీసుకుందని మండిపడ్డారు. ఇప్పుడు సహాయక చర్యలు నిలిపివేసి చేతులెత్తేసిందని విమర్శించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రెండేళ్లలో పూర్తి చేస్తామని ప్రగల్భాలు పలకడం విడ్డూరంగా ఉన్నారు. టీబీఎం డిజైన్‌కు మూడేళ్లు పడుతుందని.. రెండేళ్లలోనే ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా మాటలు కట్టిపెట్టి ఇచ్చిన వాగ్దానాలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. లేదంటే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇటీవల ఏపీ పర్యటనలో కేంద్రమంత్రి బండి సంజయ్ తెలంగాణ కంటే పది రేట్లు ఏపీకి నిధులు ఇచ్చామని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఆయన వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమేనన్నారు. తెలంగాణకు చెందిన బీజేపీ



నాయకులు సైతం రేవంత్ సర్కారుకు వంతపాడుతున్నారని మండిపడ్డారు.

# చంద్రబాబు, లోకేష్ చెప్పేవన్నీ అబద్ధాలే

**గుంటూరు:** ఏడాది కూటమి పాలనలో సూపర్ సిక్స్‌ను అమలు చేసేశాం అంటూ నిసిగ్గుగా సీఎం చంద్రబాబు ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మండిపడ్డారు. గుంటూరులోని క్యాంప్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, సూపర్‌సిక్స్‌తో పాటు 143 హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిగా అమలు చేయలేని అసమర్థ పాలన చూస్తున్నామని ఆక్షేపించారు. అయినా ఎల్లో మీడియాలో అద్భుతమని పొగిడించుకోవడం, గొప్ప పాలకుడని డప్పు కొట్టించుకోవడం చూసి ప్రజలు ఏవగించుకుంటున్నారని గుర్తు చేశారు. చివరకు తల్లికి వందనం పథకంలోనూ ఏకంగా 30 లక్షల మందిని తగ్గించారని అంబటి రాంబాబు గుర్తు చేశారు. ఆయన ఇంకా ఏం మాట్లాడారంటే..:

**నిస్సిగ్గుగా ఆత్మస్తుతి:**

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయింది. ఈ సందర్భంగా చంద్రబాబు పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చారు. జాతీయ మీడియాలో సక్సెస్ స్టోరీలు రాయించారు. హైదరాబాద్ నుంచి ఎల్లో మీడియా ఛానళ్లను పిలిపించుకుని, ప్రత్యేక ఇంటార్వ్యూలు ఇచ్చి భజన చేయించుకున్నారు. ఆ మూడు ఎల్లో మీడియా సంస్థల ప్రతినిధులు చంద్రబాబే సిగ్గుపడే స్థాయిలో ఆయనను ప్రశంసించారు. అద్భుతమైన పొగడ్తలతో డప్పు కొట్టే కార్యక్రమం చేశారు. అంత నిస్సిగ్గుగా చంద్రబాబు ఆత్మస్తుతి కొనసాగింది.

**తల్లికి వందనంలోనూ వంచన:**

సూపర్‌సిక్స్‌లో తల్లికి వందనం పథకాన్ని తొలి ఏడాది ఎగ్గొట్టేశారు. ఈ ఏడాది ఇస్తామని చెప్పారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు, తాను అధికారంలోకి వస్తే కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం చొప్పున ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. మా ప్రభుత్వంలో 84 లక్షల మంది పిల్లలకు అమ్మ ఒడి ఇచ్చాం. కానీ, ఈరోజు చంద్రబాబు కేవలం 58 లక్షల మందికే ఇస్తున్నారు. అంటే 30 లక్షల మంది పిల్లలకు ఎగ్గొట్టేశారు. వైఎస్ జగన్ రూ.15 వేలు ఇస్తూ, టాయిలెట్లు, స్కూల్స్ నిర్వహణ కోసం రూ.2 వేలు మినహాయించారు. దాన్ని ఆనాడు నారా లోకేష్ పెద్ద ఎత్తున విమర్శిస్తూ రెండు వేలు లాగేశారు. రూ.13 వేలు మాత్రమే ఇచ్చారని చెప్పరాని భాషలో తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. కానీ, ఇప్పుడు కూడా అవే రూ.13 వేలు ఇచ్చారు. స్కూళ్ల కోసం, విద్యా రంగం కోసం మిగిలిన మొత్తం వ్యయం చేస్తామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. అంటే మేం చేస్తే తప్పు, మీరు చేస్తే మాత్రం అది ఒప్పు అవుతుందా? ఇలా ఊరసవెల్లిలా మాట్లాడటానికి నారా లోకేష్‌కు సిగ్గుందా?. తల్లికి వందనంపై ఒకవైపు తండ్రి సీఎం చంద్రబాబు మొత్తం బడ్జెట్ రూ.10,091 కోట్లు అంటుంటే, మరోవైపు ఆయన కొడుకు మంత్రి నారా లోకేష్ మాత్రం రూ.8,745 కోట్లు అని చెబుతున్నారు. మరి ఇలా ఇద్దరు వేర్వేరుగా ఎందుకు తప్పుడు లెక్కలు చెబుతున్నారో అర్థం కావడం లేదు.

**సూపర్ సిక్స్‌కు రూ.81 వేల కోట్లు కావాలి:**

సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలను ఇచ్చి, వాటిని నెరవేరుస్తామని మాట ఇచ్చి, ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారు. తరువాత అన్ని హామీలను గాలికి వదిలేశారు. వాటికి కావాల్సిన నిధులను కూడా కేటాయించలేకపోతున్నారు. సూపర్ సిక్స్ అమలు చేయాలంటే రూ.81 వేల కోట్లు అవసరం. వాటి అమలు లేదు. మరోవైపు ఈ ఒక్క ఏడాదిలోనే ఏకంగా రూ.1,58,604 కోట్లు వివిధ సంస్థల నుంచి రికార్డు బ్రేక్ చేస్తూ అప్పులు తెచ్చారు.

ఈ సొమ్ము ఏం చేశారో తెలియదు. కూటమి పాలన ఇంత దౌర్భాగ్యంగా ఉంటే, తమ పాలన అద్భుతం అని ఎల్లో మీడియాలో చెప్పుకోవడానికి సిగ్గు పడాలి. తల్లికి వందనంలో దగా, మోసం. విద్యాశాఖ మంత్రి లోకేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అమలు చేసిన అమ్మ ఒడి లెక్కలు తనకు అర్థం కావడం లేదంటూ అమాయకంగా మాట్లాడుతున్నాడు. ఆ మాత్రం అర్థం కాని మొద్దు అబ్బాయినని లోకేష్ అంగీకరిస్తున్నారా?.

**నాడు పథకాలకు రూ.4.58 లక్షల కోట్లు:**

వైఎస్సార్‌సీపీ కేవలం నాలుగు పేజీల మేనిఫెస్టోను విడుదల చేసి, వాటిలో ఏడాదిలోనే 90 శాతం అమలు చేసింది. తొలి ఏడాదిలోనే 3.58 కోట్ల మంది లబ్ధిదారులకు మేలు చేసింది. రూ.40,627 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశాం. అయిదేళ్ళలో ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) కింద రూ.2,73,756.17 కోట్లు లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశాం. నాన్ డీబీటీ కింద రూ.1,84,604.32 కోట్లు ప్రయోజనం చేకూర్చాం. అలా మొత్తం రూ.4,58,360.43 కోట్లతో అయిదేళ్ళలో ప్రజలకు వివిధ పథకాల కింద ప్రయోజనం కలిగించాం.

**మహిళలకు ఇచ్చిన హామీల అమలు ఏదీ?:**

ఆడబిడ్డ నిధి ప్రకారం 18 ఏళ్లు నిండిన మహిళలు రాష్ట్రంలో 2.07 కోట్ల మంది ఉన్నారు. ఇందులో 18 నుంచి 59 ఏళ్ళ వారు 1.80 కోట్ల మంది ఉన్నారు. వీరికి నెలకు రూ.1500 చొప్పున ఇవ్వాల్సి వస్తే ఏడాదికి రూ.32,400 కోట్లు అవసరం. గత ఏడాది పూర్తిగా ఈ పథకం ఎగ్గొట్టారు. ఈ ఏడాది ఇస్తారో లేదో తెలియదు. దీపం పథకం కింద 1,59,20,000 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఒక్కో కుటుంబానికి మూడు సిలెండర్లు ఇవ్వాలంటే ఒక్కో సిలెండర్ రూ.850 చొప్పున మొత్తం ఏడాదికి రూ.4,083.48 ఖర్చు చేయాల్సి ఉంది. కానీ చంద్రబాబు కేవలం ఒక్క సిలెండర్ మాత్రమే ఉచితంగా ఇచ్చి, దానికి చేసిన వ్యయం రూ.865 కోట్లు మాత్రమే. దీపం పథకాన్ని అమలు చేసేశామని చెప్పుకున్నారు. ఈ పథకంలో మొత్తం రూ.3218.48 కోట్లు ఎగ్గొట్టారు. ఉచిత బస్సు అన్నారు. ఈ పథకం అమలు చేస్తే ఏడాదికి రూ.3500 కోట్లు అవసరం. గత ఏడాది పూర్తిగా దీనిని ఎగ్గొట్టేశారు.

**హామీల అమలుకు కేటాయింపులు ఏవీ?:**

యాభై ఏళ్ళకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెన్షన్ అన్నారు. రాష్ట్రంలో ఈ కేటగిరిలో మొత్తం 20 లక్షల మంది ఉన్నారు. వీరికి నెలకు రూ.4000 చొప్పున పెన్షన్ ఇవ్వాలంటే ఏడాదికి రూ.9600 కోట్లు ఇవ్వాలి. గత ఏడాది ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? రాష్ట్రంలో ఇరవై లక్షల ఉద్యోగాలు ఇస్తాం, లేకపోతే ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3000 భృతి ఇస్తామని హామీ ఇచ్చారు. అలా ఇవ్వాల్సి వస్తే రూ.7200 కోట్లు కేటాయించాల్సి ఉంది. కానీ, ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. అలాగే రైతుభరోసా కింద కేంద్రంతో సంబంధం లేకుండా ఏడాదికి రూ.20 వేలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో 53,58,266 మంది రైతులు ఉన్నారు. వీరికి ఏడాదికి రూ.1,716 కోట్లు ఇవ్వాల్సి ఉంటే, దానికీ పంగనామాలు పెట్టేశారు.

**సాక్షి కార్యాలయాలపై దాడులకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి:**

కొమ్మినేని శ్రీనివాసరావు వంటి సీనియర్ జర్నలిస్ట్‌ను కక్ష సాధింపుతో అరెస్ట్ చేసిన ఘటనపై సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసింది. అయినా గుంటూరులో తెలుగుదేశం పార్టీ మహిళలు వైయస్ భారతమ్మ క్షమాపణలు చెప్పాలని ధర్నా చేశారు. అంతకు ముందు టీడీపీ కార్యకర్తలు పలుచోట్ల సాక్షి మీడియాపై విషం చిమ్మారు. కార్యాలయాలపై దాడులు చేశారు. తక్షణం వీటికి చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి. సభ్యత, సంస్కారంతో వ్యవహరించాలని చంద్రబాబు, లోకేష్‌ను హెచ్చరిస్తున్నాం. ప్రశ్నించే ప్రతి ఒక్కరిని తప్పుడు కేసులతో భయపెట్టాలని చూస్తున్నారు. వైఎస్సార్‌సీపీని భూస్థాపితం చేయాలని చంద్రబాబు కలలు కంటున్నారు. తెలుగుదేశం తప్ప ఈ రాష్ట్రంలో మరే రాజకీయ పార్టీ ఉండకూడదని ఆయన అనుకుంటున్నారు. కానీ, అది ఏ మాత్రం సాధ్యం కాదు. నిజానికి రాబోయే రోజుల్లో చంద్రబాబు మళ్లీ రాష్ట్రం వదిలి పారిపోయే పరిస్థితి వస్తుందని అంతా అంటున్నారని అంబటి రాంబాబు చెప్పారు.

# కూర్మలో ఆధ్యాత్మిక కేంద్రానికి నిప్పు, భారీ ఆస్తి నష్టం

**దుండగుల పనేనని నిర్వాహకుల ఆరోపణ, దర్యాప్తు ముమ్మరం**

**ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి**

**లోతైన విచారణ జరపాలని పోలీసులకు ఆదేశం**

**కూర్మ గ్రామ పునరుద్ధరణకు పూర్తి సహాయంపై భరోసా**

శ్రీకాకుళం జిల్లా హిరమండలం మండల పరిధిలోని కూర్మ గ్రామంలో ప్రశాంతతకు భంగం వాటిల్లింది. ఆధ్యాత్మిక చింతనతో, ప్రకృతి ఒడిలో జీవనం సాగించే ఈ గ్రామంలోని ఇస్కాన్ రాధాకృష్ణ మందిరం కొన్నిరోజుల కిందట జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఇది ప్రమాదవశాత్తూ జరిగిందా లేక ఎవరైనా దుండగులు ఉద్దేశపూర్వకంగా నిప్పుపెట్టారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి దుశ్చర్యలు జరిగాయని మందిర నిర్వాహకుల్లో ఒకరైన ప్రభుదాస్ పోలీసులకు వివరించారు.

ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం అని పేర్కొన్నారు. సమగ్ర దర్యాప్తు జరిపి, నిజానిజాలు నిగ్గు తేల్చాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన చేశారు.'ఆధునిక హంగులు లేకుండా అధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరం. శ్రీకాకుళం జిల్లా హిరమండలం సమీపంలోని కూర్మ గ్రామంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేశాను. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలి. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాము. సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైంది. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్ళల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకొంటూ జీవిస్తున్నారు. వేద విద్యను



అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలి" అని పవన్ స్పష్టం చేశారు..

## ఎమ్మెల్యే పై స్థానికుల దాడి..

**హైదరాబాద్ :** భారీ వర్షాలు కురుస్తున్నాయని నాలా పరిశీలించేందుకు వెళ్లిన ఎమ్మెల్యేకు చేదు అనుభవం ఎదురైంది. నాలా వద్దకు వెళ్లిన ఎంఐఎం ఎమ్మెల్యే, ఆయన అనుచరులపై స్థానికులు తిరగబడ్డారు. నాలా సమస్యను పరిష్కరించాలని ముందు కోరిన స్థానికులు, ఆపై నిలదీసి దాడికి పాల్పడ్డారు. యాకుత్‌పుర పరిధిలో నాలా సమస్యను పరిష్కరించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదని యాకుత్‌పుర ఎంఐఎం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌ను స్థానికులు నిలదీశారు. వానాకాలం వచ్చినా కూడా నాలా పనులు చేయలేదని ప్రశ్నించారు.ప్రజలు ఇబ్బంది పడుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌ను స్థానికులు నిలదీశారు. ఆయన అనుచరులు స్థానికులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వారి మధ్య వాగ్వాదం గొడవకు దారితీసింది. ఎమ్మెల్యే, ఆయన అనుచరులపై స్థానికులు దాడి చేశారు. తమ సమస్య పరిష్కరించాలని కోరితే పట్టించుకోకుండా తమనే దబాయించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి దారులు పారిపోయారు





-**మొదటిపేజీ తరువాయి**

చేశామని తెలిపారు. వైసీపీ అమ్మబడికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిందని.. పిల్లలందరికీ ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రతిపక్షం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష పార్టీ దేశంలో కేవలం వైసీపీనేనని విమర్శలు చేశారు. తల్లికి వందనంలో రూ. 2 వేలు మంత్రి నారా లోకేష్ జేబులో వేసుకుంటున్నారని వైసీపీ నేతలు అన్నారని.. ఈ విషయంలో లోకేష్ సవాల్‌కి సిద్ధమా అంటే వారు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. రూ. 34 వేల కోట్లు ఏడాదిలో పెన్షన్ కిందా ఇచ్చామని చెప్పారు. వైసీపీ హయాంలో ఏ పథకాలు ఇచ్చారో తెలుసుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి రూ. 1.04లు ఇచ్చామని గుర్తుచేశారు. జగన్ హయాంలో కేవలం రూ.64 వేలు మాత్రమే ఇచ్చారని.. పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించారా అని మంత్రి పార్థసారథి ప్రశ్నించారు.

**సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశాం...**

'కూటమి పాలనలో తల్లికి వందనం, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నాం. మా ప్రభుత్వంలో పిల్లలను చదివించి, వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాం. మేము సామాన్యులను ఎక్కడా కేసులు పెట్టి వేధించలేదు. గత వైసీపీ ప్రభుత్వం అవగాహన రాహిత్యంతో పని చేసింది. కూటమి పాలనలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. పిల్లలకు మంచి భవిష్యత్ ఇస్తాం. ఆ రెండు వేల రూపాయలను పాఠశాలలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఖర్చు చేస్తాం. అశోక్ లేలాండ్, అమర్ రాజా లాంటి సంస్థలు ఏపీ నుంచి వెళ్లిపోయాయి. గత జగన్ ప్రభుత్వంలో చేసిన రూ.10 లక్షల కోట్ల అప్పులకు.. మా ప్రభుత్వంలో వడ్డీలకే వేల కోట్లు చెల్లిస్తున్నాం. పోలవరాన్ని ధ్వంసం చేశారు. అమరావతి రాజధాని అని మూడు రాజధానులని చట్టం చేసిందే వైసీపీ. పోలవరం ప్రాజెక్టు 2027లోగా పూర్తి చేస్తాం. 87 లక్షల మంది ఉంటే 45 లక్షల మందికే ఎందుకు అమ్మవడి ఇచ్చారు' అని మంత్రి కొలుసు పార్థసారథి ప్రశ్నించారు

## అలాంటి వారిని పదవులు వెతుక్కుంటూ వస్తాయ్!

-**మొదటిపేజీ తరువాయి**

చేస్తోందని నేతలకు చెప్పారు. రాహుల్ గాంధీ సమాజంలో ఎవరి వాటా వారికి ఇవ్వాలన్న సిద్ధాంతంతో పని చేస్తున్నారని తెలిపారు మీనాక్షి. రాహుల్ సిద్ధాంతాలను మనం తూచతప్పకుండా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఇచ్చిన అన్ని పదవుల్లో సామాజిక న్యాయాన్ని పాటించాం.. ఇకపై కూడా అలాగే కొనసాగుతాయని అన్నారు. పార్టీ కోసం క్రియాశీలకంగా, శక్తి వంచన లేకుండా పని చేసిన ప్రతీ కార్యకర్తకు, నాయకులకు పదవులు లభిస్తాయని చెప్పారు. పార్టీ బలోపేతం కోసం.. కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్లుగానే లోకల్ బాడీ ఎన్నికల్లోనూ గెలిపించేందుకు డీసీసీ అధ్యక్షులు జిల్లాలోని నేతలందరిని కోఆర్డినేట్ చేసుకొని పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ఎన్నికలు ఏ క్షణం వచ్చినా.. సిద్ధంగా ఉండాలని అన్నారు.

## ఎన్నికలకు ముందే "రైతు భరోసా

-**మొదటిపేజీ తరువాయి**

సాయం ఇవ్వలేదు. మొన్నటి యాసంగిలో 84 లక్షల ఎకరాలకు రూ.5,058 కోట్లు మాత్రమే విడుదల చేసి, 4 ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకే ఈ సహాయం పరిమితం చేసింది. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో 1.30 కోట్ల ఎకరాల్లో సాగు జరుగుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ సారి మొత్తం రైతులకు పెట్టుబడి సాయం అందించాలంటే సుమారు రూ.7,800 కోట్లు అవసరమని ప్రభుత్వం లెక్కలు వేసింది.

**కేబినెట్ భేటీలో నిర్ణయం..**

అయితే, ఈ నెల నాలుగో వారంలో జరగనున్న మంత్రివర్గ సమావేశంలో రైతు భరోసా పంపిణీపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. అలాగే ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కూడా చర్చించనున్నారు. జూన్ చివర్లో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉండడంతో దీనిపై కూడా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది.

**ఎన్నికల ముందు రైతుల మద్దతు దక్కించుకోవాలన్న వ్యూహం..**

2023 డిసెంబర్‌లో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జనవరి ఫిబ్రవరిలోనే స్థానిక ఎన్నికలు జరపాలని భావించింది. కానీ లోక్‌సభ ఎన్నికలు, కులగణన కారణంగా ఆలస్యమైంది. ఇప్పుడు ఎన్నికల ముందే రైతులకు నిధులు చెల్లించి, సానుకూల ప్రజాభిప్రాయం రాబట్టాలన్నది రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా రైతుల మద్దతు సమీకరించడంతోపాటు, రాజకీయంగా కూడా లాభదాయకంగా మలచుకోవాలన్న దిశగా ముందుకెళ్తోంది.

## పేదల ఇంట పండుగ వాతావరణం

**తల్లికివందనం జమ.. సర్వత్రా ఆనందం**

**చంద్రబాబు చెప్పింది చేశారని హర్షం వ్యక్తం**

**కూటమిప్రభుత్వం వర్ధిల్లాలి అని నినాదాలు**

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్14:**



పలమనేరు నియోజకవర్గంలోని పేదల ఇంట పండుగ వాతావరణం నెలకొంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వంవిద్యార్థుల తల్లుల ఖాతాలో తల్లికివందనం నగదును జమ చేసింది.ఇంట్లో ఎంతమంది పిల్లలు చదు వుకుంటూ ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయ డంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరు పిల్లలుంటే 26 వేలు, ముగ్గురు పిల్లలకు 39వేలు, నలుగురు ఉన్నట్లయితే 52 వేలు,ఒక్కరుంటే 13వేల చొప్పున తల్లులఖాతాల్లో జమకాబడింది. పాఠశాలలు ప్రారంభమైన రోజే తల్లుల ఖాతాల్లోనగదు జమకావడంతో చాలా చోట్ల సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలతో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, స్థానిక ఎమ్మెల్యేల ఫ్లెక్సీలకు పాలాభిషేకాలు నిర్వహించి పూలుచల్లి తమ హర్షం వ్యక్తం చేశారు. పలమనేరు పట్టణంలోని లక్ష్మీ నగర్ కాలనీలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు చెప్పింది చేశారంటూ కూటమి నేతలకు పలువురు విద్యార్థుల తల్లులు జేజేలు పలికారు. అదే విధంగా ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం వర్ధిల్లాలని వారు నినాదాలు చేశారు.

## ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు 15 మంది ఉద్యోగాలకు ఎంపిక



**గంగారం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 14:** పలమనేర్ పట్టణ సమీపంలోని సాయినగర్ లో గల ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో 14.06. 2025 న జరిగిన ప్రాంగణ ఎంపికలలో బెంగళూరుకు చెందిన " టాలెంటైజ్" కంపెనికి 15 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కంపెనీ హెచ్ . ఆర్ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి 2.4 లక్షల నుండి 3.6 లక్షల వరకు వార్షిక వేతనం అందనుంది. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ ఎం.వి.ఆర్ రెడ్డి ప్రిన్సిపాల్ లక్ష్మిసుధ,అధ్యాపక బృందం అభినందించారు.

### ఐపీఓ క్యాలెండర్:

## 6 సబ్‌స్క్రిప్షన్లు, 5 లిస్టింగ్‌లు




**ఇంటర్నెట్ డెస్క్:** దలాల్ స్ట్రీట్‌లో ఐపీఓల సందడి కొనసాగుతోంది. స్టాక్ మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు వచ్చే వారంలో ఆరు కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వస్తున్నాయి. ప్రధాన బోర్డు నుంచి ఒక కంపెనీ, ఎస్ఎంఈ విభాగం నుంచి ఐదు సంస్థలు రానున్నాయి. ఇక ఇప్పటికే సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న ఐదు కంపెనీలు వచ్చే వారంలో లిస్ట్ కానున్నాయి. ప్రధాన బోర్డు నుంచి అరిస్ఇన్‌ఫ్రా సొల్యూషన్స్ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జూన్ 18న ప్రారంభమైన 20న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.210-222గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ ద్వారా రూ.499.60 కోట్లు సమీకరించాలని భావిస్తోంది. జేఎం ఫైనాన్షియల్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. ఎస్ఎంఈ విభాగం నుంచి పాటిల్ ఆటోమేషన్ ఐపీఓకు వస్తోంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా మొత్తం రూ.69.61 కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియ మొత్తం తాజా షేర్ల జారీ ద్వారా నిర్వహించనుంది. 58 లక్షల షేర్లు జారీ చేయనుంది. ధరల శ్రేణి రూ.114- 120గా నిర్ణయించారు. ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జూన్ 16న ప్రారంభమై 18న ముగియనుంది.

## బ్యాంకుల్లో గోల్డ్ లోన్ తీసుకుంటున్నారా?

# ఒక్కసారి ఆలోచించండి!



**హైదరాబాద్ :** మీకు గోల్డ్ లోన్ కావాలా? వెంటనే కావాలా? కుదువబెట్టిన బంగారం తక్కువ వడ్డీకి మరో చోట పెట్టాలనుకుంటున్నారా? వంటి ప్రకటనలు ఆకట్టుకుంటాయి. ప్రజల ఆర్థిక అవసరాల కోసం గోల్డ్ లోన్లు ఒక ఆకర్షణీయ ఎంపికగా కనిపిస్తాయి. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా జారీ చేసిన నూతన నిబంధనలు గోల్డ్ లోన్ తీసుకునే వారికి కొత్త సవాళ్లను తెచ్చిపెట్టాయి. అవి ప్రజల పాలిట పిడుగులా మారాయి. గోల్డ్ లోన్ల చెల్లింపు కాలం, వడ్డీ రేట్లు, ఇతర షరతులు కఠినతరంగా మారాయి. ఒక్కో బ్యాంకులో ఈ నిబంధనలు వేర్వేరుగా అమలవుతున్నాయి. కానీ, రుణగ్రహీతలు ఇకపై జాగ్రత్తగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. వైద్య చికిత్స కోసం, పిల్లల చదువుల కోసం, వ్యాపారం నిమిత్తం, వ్యవసాయ అవసరాల కోసం తీసుకొనే రైతులు, మహిళలు, యువత ఇకపై జాగ్రతగా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తీసుకున్న అప్పు మొత్తం వడ్డీసహా ఏడాదిలోగా చెల్లించాలంటే యాడికెళ్లి తేవాలని బాధపడవద్దు. ముందే ఆర్థిక పరిస్థితులను అంచనా వేసుకొని గోల్డ్‌లోను కోసం ముందుకెళ్లాల్సి ఉన్నది. ఎందుకంటే.. ఆర్బీఐ 2025 డ్రాఫ్ట్ మార్గదర్శకాలు గోల్డ్ లోన్లపై కఠిన నియంత్రణలను తీసుకొచ్చింది. గతంలో గోల్డ్ లోన్ తీసుకుంటే ఏడాదికి ఏడాది రెన్యూవల్ చేసుకొనే సౌలభ్యం ఉండేది. కానీ, ఇప్పుడు దానికి తొలగించారు. 12 నెలలు గరిష్ఠ పరిమితి విధించారు. 12 నెలలు దాటితే కచ్చితంగా రుణంతోపాటు వడ్డీ మొత్తం చెల్లించాల్సిందే. మళ్లీ రుణంగా కూడా అదే రోజు ఇవ్వరు. రుణం చెల్లించిన తర్వాత మరుసటి రోజు తిరిగి ఆ బంగారం ద్వారా రుణం నిబంధన పెట్టారు.

**నిబంధనల్లో కీలక అంశాలు**

లోన్-టు-వాల్యూ నిష్పత్తి ప్రకారం బంగారం విలువలో 75 శాతం వరకు మాత్రమే రుణం పొందవచ్చు. రుణ మొత్తాన్ని వడ్డీతోసహా గరిష్ఠంగా 12 నెలల్లోగా చెల్లించాలి. ఈఎంఐ ఆధారిత రుణాలకు 36 నెలలు వరకు గడువు ఉన్నది. రుణం పునరుద్ధరించాలంటే కూడా కొన్ని షరతులు విధించింది. రుణం స్టాండర్డ్ స్థితిలో ఉండాలి. మొత్తం వడ్డీ చెల్లించబడి, కొత్త క్రెడిట్ అంచనా ఉండాలి. బంగారం విలువ నిర్ధారణ, వేలం ప్రక్రియలో పూర్తి పారదర్శకత తప్పనిసరిగా ఉండాలి. రుణ చెల్లింపు విఫలమైతే, బంగారం వేలం వేస్తారు. ఈ మేరకు రుణగ్రహీతకు సమాచారం ఇస్తారు. ఈ నిబంధనలు రుణగ్రహీతల రక్షణ, పారదర్శకతను పెంచడానికి ఉద్దేశించినవైనప్పటికీ, చెల్లింపు కాలం తగ్గడం, కఠిన షరతులు ప్రజలకు ఆర్థిక ఒత్తిడిని తెచ్చిపెట్టే ప్రమాదం ఉన్నది.

**ఒక్కో బ్యాంకు ఒక్కో వడ్డీ**

గోల్డ్ లోన్ల వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు కూడా బ్యాంకును బట్టి మారుతున్నాయి. కొన్ని బ్యాంకులు 88 శాతం వడ్డీ వేస్తే, మరికొన్ని కొంత ఎక్కువగా, మరికొన్ని తక్కువ వడ్డీలు విధిస్తున్నాయి. ప్రాసెసింగ్ ఫీజు విషయంలో కూడా వివిధ టారీఫ్‌లను కొనసాగిస్తున్నాయి. కొన్ని బ్యాంకులు 3 లక్షల వరకు ప్రాసెసింగ్ ఫీజు విధించకపోగా, మరికొన్ని బ్యాంకులు విధిస్తున్నాయి.

## హెూమ్‌లోన్ వడ్డీ రేట్లు తగ్గించిన ఎస్‌బీఐ.. తాజా రేట్లు ఇవే!




**దిల్లీ:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణ గ్రహీతలకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఆర్‌బీఐ రెపో రేటును తగ్గించిన నేపథ్యంలో హెూమ్‌లోన్‌లపై వడ్డీని తగ్గించింది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ ఆధారిత లెండింగ్ రేట్ రేటులో 50 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టింది. సవరించిన వడ్డీ రేట్లు జూన్ 15 నుంచి అమల్లోకి రానునున్నాయి. ఆర్‌బీఐ ప్రకటన నేపథ్యంలో ఇప్పటికే పలు ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు వడ్డీ రేట్ల ప్రయోజనాన్ని వినియోగదారులకు బదిలీ చేస్తున్నట్లు ప్రకటించాయి.

ఆధార్ ఫ్రీ డాక్యుమెంట్ల అప్‌లోడ్ గడువు మరోసారి పొడిగింపు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో రెపో రేటు 5.50 శాతానికి దిగొచ్చింది. ఈ నేపథ్యంలో రుణ రేట్లను ఎస్‌బీ సవరించింది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ (ఈబీఆర్) 8.65 శాతం నుంచి 8.15 శాతానికి తగ్గించింది. హెూమ్‌లోన్, ఎంఎస్ఎంఈ, రిజర్వ్ బ్యాంక్ సూచించిన కొన్ని రుణాలకు ఈబీఎల్ఆర్ వర్తిస్తుంది. రుణ గ్రహీత సిబిల్ స్కోరు ఆధారంగా హెూమ్‌లోన్ 7.50 శాతం నుంచి 8.45 శాతం మధ్య లభిస్తాయి. ఇప్పటికే రుణాలు తీసుకున్న వారితో పాటు, కొత్తగా రుణాలు తీసుకునే వారికీ ప్రయోజనం చేకూరనుంది. గృహ రుణాలకు రెపోరేటును అనుసంధానం చేసేందుకు ఈబీఎల్ఆర్ విధానాన్ని 2019 అక్టోబర్ 1 నుంచి ఎస్‌బీఐ అనుసరిస్తోంది.

స్పెషల్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లు కోత

హెూమ్‌లోన్ వడ్డీ రేట్లతో పాటు స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ 'అమృత్ వృష్టి' వడ్డీ రేట్లనూ ఎస్‌బీఐ సవరించింది. ఈ స్కీమ్‌లో ఇది వరకు ఇస్తున్న వడ్డీపై 25 బేసిస్ పాయింట్లను కోత పెట్టింది. ఇకపై 444 రోజుల కాలవ్యవధి కలిగిన ఈ పథకంలో సాధారణ పౌరులకు 6.60 శాతం వడ్డీ లభిస్తుంది. జూన్ 15 నుంచి ఈ రేట్లు అమల్లోకి రానున్నాయి. సీనియర్ సిటిజన్లకు 7.10 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు 7.20 శాతం వడ్డీ లభిస్తుంది. ఇతర ఎఫ్‌డీ స్కీమ్‌లపై 3.3 శాతం నుంచి గరిష్ఠంగా 6.7 శాతం వరకు వడ్డీ ఇస్తోంది.

## ఆస్ట్రేలియా గోడను బద్ధలు కొడుతూ..

# తొలిసారి ఐసీసీ ట్రోఫీ విజేతగా అవతరించిన దక్షిణాఫ్రికా!




అంతర్జాతీయ క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలైంది. 27 ఏళ్లుగా కళ్లలో వొత్తులు వేసుకొని ఐసీసీ ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న దక్షిణాఫ్రికా కల ఎట్టకేలకు సాకారం అయింది. ఆస్ట్రేలియా గోడను బద్ధలు కొడుతూ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో సఫారీ జట్టు విజేతగా అవతరించింది. లార్డ్స్ మైదానంలో వేలాది ప్రేక్షకుల సమక్షంలో టెస్టు గదను మురిపెంగా గుండెలకు హత్తుకుంది. ఆసీస్ నిర్దేశించిన 282 పరుగుల లక్ష్య ఛేదనలో ఎడెన్ మర్క్‌రమ్(136) చిరస్మరణీయ సెంచరీతో కదం తొక్కాడు. కెప్టెన్ తెంబ బవుమా(66) అద్భుత బ్యాటింగ్‌తో అలరించగా.. డేవిడ్ బెడింగమ్(21 నాటౌట్)జతగా మర్క్‌రమ్ జట్టును గెలుపు వాకిట నిలిపాడు. అయితే.. విజయానికి 6 పరుగులకు ముందు అతడు ఔటైనా.. కైలీ వెర్రిన్నే(7 నాటౌట్), బెడింగమ్ లాంఛనం పూర్తి చేయగా.. 5 వికెట్ల తేడాతో సఫారీ టీమ్ గెలుపొందింది. అంతే.. డబ్ల్యూటీసీలో కొత్త ఛాంపియన్ ఆవిర్భవించింది. తొలి రెండు సీజన్లలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా విజేతగా నిలవగా.. ఈసారి తమ వంతు అని సఫారీ జట్టు టెస్టు గదను తన్నుకుపోయింది.

**మర్క్‌రమ్ అద్భుత సెంచరీ**

ఐసీసీ ట్రోఫీని ముద్దాడాలనే దక్షిణాఫ్రికా కల నిజమైంది. లార్డ్స్‌లో తొలి రోజు నుంచి రసవత్తరంగా సాగుతూ.. ఆధిపత్యం చేతులు మారిన్న డబ్ల్యూటీసీ ఫైనల్లో ఆ జట్టు జయకేతనం ఎగురవేసింది. ఏళ్లుగా తమను ఊరిస్తున్న ఐసీసీ టైటిల్‌ను ట్రోఫీని ఒడిసిపట్టింది. కగిసో రబడ(4-59), లుంగి ఎంగిడి(3-38)ల విజృంభణతో రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాను 207కే ఆలౌట్ చేసిన సఫారీ జట్టు.. 282 పరుగుల ఛేదనలో అదరగొట్టింది. ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్ (136) చిరస్మరణీయ సెంచరీతో కదం తొక్కగా.. చీలమండ గాయంతో బాధపడుతూనే సారథి తెంబ బవుమా(66) ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడాడు. మూడో రోజు టీ సెషన్ తర్వాత ఆసీస్ బౌలర్లను విసిగిస్తూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారిద్దరూ. చకచకా సింగిల్స్, డబుల్స్ తీస్తూ లక్ష్యాన్ని కరిగించిందీ జోడీ. మరికాసేపట్లో మూడో రోజు ఆట ముగుస్తుందనగా హేజిల్‌వుడ్ ఓవర్లో బౌండరీతో మర్క్‌రమ్ శతకం సాధించాడు. దాంతో, 214 పరుగులతో రోజును ముగించింది సఫారీ జట్టు. నాలుగో రోజు విజయానికి 69 పరుగులు అవసరం కాగా.. తొలి సెషన్‌లో మ్యాచ్ ముగించాలనుకున్నారు మర్క్‌రమ్, బవుమా.

**6 పరుగుల దూరంలో..**

కానీ.. రెండో రోజు 6 వికెట్లతో నిప్పులు చెరిగిన కమిన్స్.. తన రెండో ఓవర్లోనే బవుమాను ఔట్ చేసి దక్షిణాఫ్రికాకు షాకిచ్చాడు. ఆ కాసేపటికే ట్రిస్టన్ స్టబ్స్(8)ను స్టార్క్ బౌల్డ్ చేసినా మర్క్‌రమ్, డేవిడ్ బెడింగమ్ (21 నాటౌట్) ద్వయం కంగారూ పడలేదు. హేజిల్‌వుడ్ ఓవర్లో మిడ్‌వికెట్ దిశగా మర్క్‌రమ్ రెండు ఫోర్లు బాదాడు. అయితే.. చరిత్రాత్మక విజయానికి 6 పరుగులు అవసరం కాగా హేజిల్‌వుడ్ ఓవర్లో పెద్ద షాట్ ఆడబోయిన మర్క్‌రమ్.. హెడ్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత కైలీ వెర్రిన్నే(7 నాటౌట్) స్టార్క్ బౌలింగ్‌లో బౌండరీ బాదగా .. బవుమా బృందం 5 వికెట్ల తేడాతో విజయం సాధించి ఛాంపియన్ ట్యాగ్ సొంతం చేసుకుంది.

## న్యూజిలాండ్‌తో వైట్‌బాల్ సిరీస్.. ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్..!




ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత పురుషుల జట్టు వచ్చే ఏడాది ఆరంభంలో స్వదేశంలో కీలక సిరీస్‌లు ఆడనుంది. జవనరిలో న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఎనిమిది మ్యాచ్‌ల సిరీస్ కోసం కివీస్ రానున్న నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి వేదికలను ఖరారు చేసింది. శుక్రవారం చూచాయగా 8 స్టేడియాలను బీసీసీఐ ఎంపిక చేసింది. ఇందులో ఉప్పల్ స్టేడియం కూడా ఉండడం హైదరాబాద్‌లోని అభిమానులకు తీపికబురులాంటిదే. న్యూజిలాండ్‌తో భారత జట్టు మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. అన్నీ వైట్‌బాల్ మ్యాచ్‌లే కావడంతో ముందస్తుగానే వేదికలను ఖరారు చేసింది భారత బోర్డు. హైదరాబాద్ జైపూర్, మొహాలీ, ఇండోర్, రాజ్‌కోట్, గువాహటి, త్రివేండ్రం, నాగ్‌పూర్ వేదికగా మ్యాచ్‌లు జరపాలని బీసీసీఐ నిర్ణయించింది. జూన్ 14 శనివారం జరుగబోయే బీసీసీఐ సమావేశంలో వేదికలు, మ్యాచ్ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది.

రెండు టెస్టుల సిరీస్ ఇంటర్నెట్ డెస్క్: సుదీర్ఘ ఫార్మాట్‌లో డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ ఎంతో ప్రతిష్ఠాత్మకం. అందుకే, విశేష ప్రేక్షకాదరణ ఉండే ఈ ఉత్కంఠ పోరు కు ఆతిథ్యమిచ్చేందుకు బీసీసీఐ కూడా ఆసక్తి చూపిస్తోంది. కానీ, భారత్ ఆశలకు ఐసీసీ బ్రేక్ వేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్నట్లుగానే వచ్చే మూడు సీజన్లలోనూ డబ్ల్యూటీసీ ఫైనల్‌ను ఇంగ్లాండ్‌లోనే నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనిపై వచ్చే నెలలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. 2021 నుంచి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌ను నిర్వహిస్తున్నారు. 2023-25 సైకిల్‌లో భాగంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య ప్రస్తుతం డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ లార్డ్స్ వేదికగా జరుగుతోంది. తాజా సీజన్‌తో కలిపి ఇప్పటివరకు మూడు ఎడిషన్ల ఫైనల్ మ్యాచ్‌లను (సౌతాంప్టన్, ఓవల్, లార్డ్స్) ఇంగ్లాండ్‌లోనే నిర్వహించారు. అయితే, భారత్‌లోనూ ఈ ఫార్మాట్‌కు ఆదరణ పెరుగుతుండటంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చే అవకాశం

## స్పోర్ట్స్

## ఆఖరి నిమిషంలో తడబాటు.. టీమిండియాకు ఊహించని ఓటమి!



యూరప్ గడ్డపై భారత జట్టుకు మరో ఓటమి. ఇప్పటికే హాకీ ప్రో లీగ్‌లో నాలుగు పరాజయాలు మూటగట్టుకున్న టీమిండియా శనివారం ఆస్ట్రేలియా చేతిలో కంగుతిన్నది. తొలిఅర్ధ భాగంలో 2 గోల్స్‌తో ఆధిక్యంలో ఉన్న భారత్.. ఆఖర్లో పట్టు సడలించింది. ప్రత్యర్థి ఆటగాళ్లు పెనాల్టీ కార్నర్లను సద్వినియోగం చేసుకున్నారు. దాంతో, ఫార్వర్డ్ ప్లేయర్ అభిషేక్ రెండు గోల్స్‌తో మెరిసినప్పటికీ కంగారూల చేతిలో 2-3తో మ్యాచ్ చేజారింది. హాకీ ప్రో లీగ్‌లో భారత జట్టును వరుస ఓటములు వెంటాడుతున్నాయి. నెదర్లాండ్స్ చేతిలో రెండుసార్లు, అర్జెంటీనాతో ఒక మ్యాచ్‌లో పరాజయం పాలైన టీమిండియా శనివారం కూడా విజయాన్ని అందుకోలేకపోయింది. తొలి అర్ధ భాగంలోనే ఫార్వర్డ్ అభిషేక్ 8వ నిమిషంలో, 35వ నిమిషంలో గోల్ చేయడంతో భారత్ 2-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. దాంతో, విజయం కాయం అనిపించింది. కానీ, ఆ తర్వాత పుంజుకున్న ఆసీస్ నాథన్ ఎఫ్రామ్స్ 42వ నిమిషంలో గోల్‌తో ఖాతా తెరిచింది. అనంతరం 56వ నిమిషంలో జోయెల్ రింటాలా, 60వ నిమిషంలో టామ్ క్రెయిగ్ పెనాల్టీ కార్నర్లను గోల్ పోస్ట్‌లోకి పంపారు. దాంతో, 2-3తో టీమిండియాకు ఊహించని ఓటమి ఎదురైంది. అర్జెంటీనాతో జరిగిన మ్యాచ్‌లో భారత డ్రాగ్ ఫ్లికర్ జుగ్‌రాజ్ ఆఖరి నిమిషంలో గోల్ చేసినా హర్మన్‌ప్రీత్ సింగ్ సేనకు విజయం దక్కలేదు. కానీ, ఈసారి ఆసీస్ ఆటగాళ్లు చివరి నిమిషంలో వరుస గోల్స్ చేసి జట్టును గెలిపించడంతో భారత బృందం, అభిమానులకు షాక్‌లో ఉండిపోయారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143